క్లుప్తంగా

'మీ తహసీల్దార్ మీ ఇంటికి..'



కరకగూడెం: గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగ ప్రసాద్

కరకగూడెం: మండల పరిధిలోని రేగళ్లలో కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్, వైద్య సిబ్బందితో కలిసి బుధవారం పర్యటించారు. 'మీ తహసిల్దార్ మీ ఇంటికి'అనే కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో కలియదిరిగిన ఆయన.. సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ గ్రామంలోని ఇంటింటికీ సిబ్బందితో వెళ్లారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణ

అన్నపురెడ్డిపల్లి: నూతన జాతీయ విద్యా విధానం, విద్యాప్రణాళికపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద టీచర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని సీడీపీఓ అధికారిణి నిర్మలాజ్యోతి ప్రారంభించి, మాట్లాడారు. సూపర్‌వైజర్‌లు గంగాజలం, అరుణ, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

కొయ్యూరు గ్రామంలో పరిశీలన

చర్లరూరల్: మండల పరిధిలోని కొయ్యూరు గ్రామంలో జ్వరాలు సోకిన వారి ఇంటి పరిసరాలను ఎంపీడీఓ కె.ఈదయ్య బుధవారం పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమ తెరలను కట్టుకోవాలని, పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఎస్‌కె.వలి హజ్‌రత్ పాల్గొన్నారు.

ఎల్‌టీ లైన్లు మార్చాలి

దమ్మపేట: పామాయిల్ చెట్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ సంబంధిత ఎల్‌టీ లైన్లను మార్చాలని కోరుతూ.. విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికలో స్థానిక రైతులు వినతి పత్రాలు అందజేశారు. బుధవారం మండలంలోని గండుగులపల్లి రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. సీజీఆర్‌ఎఫ్ చైర్ పర్సన్ ఎన్‌వి.వేణు గోపాల చారి ముఖ్య అధికారిగా హాజరయ్యారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పూర్తి చేయడం, చెట్లపై నుంచి వెళ్తున్న ఎల్‌టీ లైన్లను మార్చాడం, గృహ జ్యోతి పథకం అందకపోవడం వంటి ఫిర్యాదులో కార్యక్రమంలో అందాయి. కార్యక్రమంలో ఫోరం టెక్నికల్ మెంబర్ రమేష్, ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ నరేష్, పాల్వంచ ట్రాన్స్‌కో డీఈ నందయ్య, ఏడీఈ వెంకటేశ్వర్లు, ఏఈలు సాయికిరణ్, మహేష్, సంతోష్, వెంకటేశ్వర్లు, తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరణ

మణుగూరురూరల్: ఇల్లెందులో నేడు జరిగే ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు ఎల్.విశ్వనాథం సంతాపసభను విజయవంతం చేయాలని ముద్రించిన గోడపత్రికలను ఇఫ్టూ జిల్లా నాయకుడుమిడిదొడ్ల నాగేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. పీవైఎల్ జిల్లా నాయకులు సాధనపల్లి రవి, భద్రయ్య, ఉప్పుతల నాగేశ్వరరావు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క పంచాయతీ డిమాండ్ హాస్యాస్పదం

భద్రాచలంఅర్బన్: భద్రాచలాన్ని ఒక్క గ్రామ పంచాయతీగానే ఉంచాలనడం హాస్యాస్పదమని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. బుధవారం ఐటీడీఏ ధర్నా చౌక్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలో సుమారుగా 60 వేలు పైగా జనాభా నివసిస్తున్నారని, వీరికి పాలనా సౌలభ్యం కోసం మూడు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేస్తే వలస గిరిజనేతరులకు మింగుడు పడటం లేదని విమర్శించారు. కార్యక్రమంలో పూణెం రామారావు ,మడకం రాము, బీరబోయిన రాణి, తోలం లక్ష్మి, ఇర్పా జయమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సత్తా చాటాలి

ములకలపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు అన్నారు. బుధవారం మండలంలోని నర్సాపురం శివారులోగల కోటమ్మ తల్లి ఆలయం ఆవరణలో అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన ముందుగా జగన్నాధపురంలోని ప్రధాన సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయనతోపాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు రామనాథం మాట్లాడారు. పార్టీలో చేరిన నాయకులను పార్టీ కండువకప్పి ఆహ్వానించారు. సమావేశంలో నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు హరికృష్ణ, కృష్ణ మోహన్, నియోజకవర్గాల ఇన్‌చార్జ్ కట్టం స్వామి, వంశీ, కోటయ్య, కరుణాకర్, వంశీ, నారాయణ, నాయకులు శ్రీను, రామారావు, సత్యనారాయణ, వలిపాషా, చెన్నయ్య పాల్గొన్నారు.

రక్షణ వ్యవస్థ అస్తవ్యస్తం

- ప్రైవేట్ గార్డులకు రొటేషన్ విధానంలో డ్యూటీలు
- పనులపై అవగాహన లోపంతో కలవరం
- సింగరేణి మణుగూరు ఏరియాలో తీరిది..



మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం

మణుగూరుటౌన్: సింగరేణి ఆస్తుల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న సెక్యూరిటీ గార్డులను వారికి అవగాహణ ఇతర పనుల్లో నియమించడం వల్ల కొత్త సమస్యలు ఏర్పాడుతున్నాయి. రక్షణ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతోంది.

రొటేషన్ పద్ధతితోనే సమస్య..

నూతనంగా రొటేషన్ విధానంతో ముఖ్యమైన పోస్టులైన వీటీసీ, మెయిన్ చెక్‌పోస్ట్, మైన్ చెక్ పోస్టు, ఏరియా ఆస్పత్రి, జీఎం కార్యాలయం, బంగ్లాస్ ఏరియాలతో పాటు ఓసీ–4, వే బ్రిడ్జీలు కంప్యూటర్ల వద్ద వంటి కీలక ప్రదేశాల్లో కొత్తగా వచ్చిన కాంట్రాక్ట్ సెక్యూరిటీ స్బిబ్బంది డ్యూటీలు వేస్తున్నారు. ఈ ప్రకారం అవగాహన లేని గార్డులు డ్రైవర్లుగా గనుల్లోకి ప్రవేశిస్తూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. ఇటీవల ఓ టిప్పర్ లారీ లోడ్ ఎక్కువ అయి రహదారి పక్కనే అన్ లోడింగ్ చేయబోగా అవగాహన లోపంతో లారీపై కుప్పు మొత్తానికి ఊడిపోయింది. రెండు వారాల క్రితం ఓసీ–4 పరిసరాల్లో 10 మీటర్ల కేబుల్ చోరీకి గుర్తైందనే ఆరోపణలున్నాయి. ఎస్ఎంఎస్ ప్లాంట్‌లోనూ బ్యాటరీల చోరీకి ప్రయత్నం జరిగిందని సమాచారం. కొత్తగార్డులకు సింగరేణి అంబేడ్కర్ పార్క్‌లో మోటార్ స్విచ్చులు, పనివేళలు తెలియక ఇబ్బందులేర్పడ్డాయనే ఆరోపణలున్నాయి. జీఎం కార్యాలయంలో డ్యూటీలు పడ్డ గార్డులకు ఏ అధికారి విధుల్లో ఉన్నారో లేరో కూడా తెలియని పరిస్థితి. ఇటీవల దుర్గా ఓబీ కంపెనీ చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేసి పంపిస్తున్న సమయంలో అవగాహన లోపంతో కొత్త గార్డు మెనేజర్ స్థాయి వ్యక్తి వాహనాన్ని తనిఖీకి నిలిపివేశాడు. దీంతో వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. అధికారులు రోటేషన్ పద్ధతి వంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో సాఫీగా సాగుతున్న సెక్యూరిటీ వ్యవస్థగా క్రమంగా దెబ్బతింటోంది. అధికారులు జరుగుతున్న నష్టాన్ని అంచనా వేసి ప్రైవేట్ సెక్యూరిటీని గాడీలో పెట్టాలని పలువురు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం..

రొటేషన్ పద్ధతిని తీసుకొచ్చింది వాస్తవమే. అందరికీ అన్ని డ్యూటీలు అర్థం కావాలనే ఉద్దేశంతోపాటు అంతర్గతంగా నిర్ణయాలు తీసుకున్నాం. కొన్ని ముఖ్యమైన పోస్టులకు అనుభవం ఉన్న వారిని పంపే విధంగా చర్యలు తీసుకుంటాం. రొటేషన్ విధానం కొన్ని పోస్టులకే పరిమితం చేస్తాం.

– షబ్బీరుద్దీన్, సెక్యూరిటీ అధికారి

నూతన బ్రిడ్జి ప్రారంభం



పినపాక ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక: మండలంలో బుధవారం పర్యటించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మారేడుగూడెం వెళ్లే మార్గంలో 30 లక్షలతో నిర్మించిన నూతన బ్రిడ్జి, 20 లక్షలతో నిర్మించిన సైడ్ వాల్‌ను ప్రారంభించారు. ఆపై పినపాక ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఫ్లోరింగ్ లేకపోవటం, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, తరగతి గదులు సరిగా లేకపోవడంపై అధికారులను వివరణ కోరారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించిన ఆయన.. పది రోజుల్లో మైనర్ రిపేర్లను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ సైదులు రెడ్డి, తహసిల్దార్ సూర్యనారాయణ, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ కావ్య, పీఆర్ఏ ఈ రోనాల్డ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యనారాయణమ్మకు నివాళి

మణుగూరుటౌన్: స్థానిక పీవీకాలనీలో నిర్వహించిన ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వత్సవాయి కృష్ణంరాజు తల్లి సూర్యనారాయణమ్మ దశదిన కర్మకు బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు గట్టయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్, గుడిపూడి కోటేశ్వరరావు, దొబ్బల వెంకటప్పయ్య, కొర్సా ఆనంద్, గాండ్ల సురేశ్, సుబ్బారెడ్డి, కూచిపూడి బాబు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పాటు పలు యూనియన్ల ప్రతినిధులు, పద్మశాలి సంఘాల నాయకులు సింగరేణి అధికారులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

పాఠశాలల్లో వన మహోత్సవం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని పేరాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నెహ్రూనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో 70 మొక్కలను నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం బేబి పద్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీరామూర్తి, సీఆర్‌పీ ప్రభాకరాచార్యులు, ఈజీఎస్ టీఏ సంధ్య, బేబిరాణి, సీతారత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో బుధవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆళ్లపల్లి ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బత్తెన శ్రీనివాసరావు.. మొక్కల ప్రాధాన్యతను వివరించారు.

‘మత్తు’పై యువతకు అవగాహన



మృతి చెందిన బాలుడి కుటుంబానికి బియ్యం అందిస్తున్న పోలీసులు

గుండాల: ఆళ్లపల్లి మండలంలోని బాటన్న నగర్, రాఘవాపురం, సీతానగరం తదితర గ్రామాల్లో నూతన చట్టాలు, గంజాయి, డ్రగ్స్ తదితర అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. టేకులపల్లి సీఐ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులను సూచించారు. పాఠశాలల్లో, కళాశాలలో ఎలాంటి మత్తు పదార్థాలు అమ్మినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇటీవల సీతానగర్ గ్రామంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన బాలుడి కుటుంబానికి రెండు క్వింటాళ్ల బియ్యం అందించారు. కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్సై రతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ములకలపల్లి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఎస్సై కిన్నెర రాజశేఖర్ గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. వాటివల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాల తనిఖీ



పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ సుధీర్‌కుమార్

అశ్వాపురం: అశ్వాపురం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలను డీఎల్‌పీఓ సుధీర్‌కుమార్ బుధవారం తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ సెగ్రిగేషన్ షెడ్‌లో తడిపొడి చెత్త వేరు చేసే విధానం, కంపోస్ట్ తయారీ, నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయించడం, ఖాళీ స్థలాల్లో ఉన్న నీటిని తొలగించేందుకు జేసీబీతో కచ్చా డ్రెయిన్‌లు తీయించడం వంటి పనులను దగ్గరుండి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ భూక్యా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కృష్ణచైతన్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

మణుగూరురూరల్: మండల పరిధిలోనిగొల్ల కొత్తూరు గ్రామంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికీ దోమల మందు పిచికారీ చేశారు. స్థానికులకు సిబ్బంది పలు సూచనలు చేశారు. వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, ఈశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలోని బక్క చింతలపాడు,ఎం కాశీనగరం గ్రామాలలో దోమల మందు పిచికారీ కార్యక్రమం చేపట్టారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా పర్ణశాల డాక్టర్ రేణుకారెడ్డి సూచించారు. బక్క చింతలపాడు గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పీహెచ్ ఎన్.వెంకట నరసమ్మ, హెచ్‌వీ అనసూర్య, హెచ్ఏ నాగేశ్వరరావు, ఏఎన్ఎం నరసమ్మ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

దుమ్ముగూడెం: మండలంలోని సిరిగుండం వలస ఆదివాసీ గొత్తికోయ గ్రామంలో దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాలకు ఆరోగ్య సంరక్షణ అందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు. గ్రామంలో నివసిస్తున్న 52 కుటుంబాలకు చెందిన సుమారు 200 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా మందులను పొందారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం ఇన్స్‌పెక్టర్ అశోక్, దుమ్ముగూడెం డాక్టర్ పుల్లారెడ్డి, ఎస్సై గణేష్, ఆర్ఎస్ఐ హరీష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని ఎర్రగుంట పంచాయతీ తంగెళ్ళగుంపు గ్రామంలో ఎర్రగుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ఎం ఎస్తేర్ రాణి, హెచ్ఈఓ కృష్ణయ్య, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఎస్సైకి సన్మానం



సన్మానం అందుకుంటున్న ఎస్సై కేశవరావు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న కేశవరావును బుధవారం సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో సీఐ అశోక్, ఎస్సై గణేష్, ఏఎస్సై సత్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్స్ సురేష్, రాఘవేంద్ర, రమేష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి..

గత 8 సంవత్సరాలుగా మండలంలోని డి.కొత్తగూడెం గ్రామం ఎంపీపీఎస్ స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కృష్ణమూర్తి బదిలీపై వెళ్తుండగా.. బుధవారం గ్రామస్తులు ఆయనను సన్మానించారు. గ్రామ పెద్దలు తెల్లం ముత్తయ్య, వెంకటస్వామి,కారం రాజేష్, శేఖర్, చంటి, తెల్లం శేఖర్, చలపతి, వీరభద్రం, బజార్, రవితేజ, నాగరాజు, శాంతమ్మ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేలాన్ని రద్దు చేయాలి

మణుగూరుటౌన్: తెలంగాణలోని బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దుచేసి సింగరేణికే కేటాయించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 5వ రోజుకు చేరగా.. కార్మికులకు దండలు వేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రామనర్సయ్య, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, గోలి గంగాధర్ రావు, ఫిట్ సెక్రటరీలు గుంపెన శ్రీనివాసరావు, కోడి రెక్కల శ్రీనివాస్, గుండు శరత్, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, బి.సత్యనారాయణ, బైరి వెంకటేశ్వర్లు, నాగుల సతీష్, ఆర్‌కే ప్రతాప్, అలుగోలు నిఖిల్, నర్సయ్య, మద్దెల సుధాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వితరణ

దమ్మపేట: మండలంలోని నాచారం, రాళ్లబంజర, తొట్టిపంపు, ముకుందాపురం గ్రామాల్లోని 85 మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్సులను సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ల సుధారాణి బుధవారం పంపిణీ చేశారు. ప్రాథమిక దశలోనే విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఆమె సూచించారు.

డీఎస్సీని వాయిదా వేయాలి

విద్యార్థులు మెరుగైన ప్రిపరేషన్ కోసం డీఎస్సీ పరీక్ష గడువును రెండు నుంచి మూడు నెలల వరకు పెంచాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయా మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. డీఎస్సీ పరీక్షను వాయిదా వేస్తేనే అభ్యర్థులు పూర్తి స్థాయిలో ప్రిపేర్ అవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



మణుగూరురూరల్: తహసీల్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అశ్వారావుపేటరూరల్: తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అన్నపురెడ్డిపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దమ్మపేట: తహసీల్‌లో వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అశ్వాపురం: డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తల్లికి తలకొరివిపెట్టిన కుమార్తె

అశ్వారావుపేటరూరల్: మృతి చెందిన తల్లికి ఓ కుమార్తె తల కొరివి పెట్టి కన్నరుణాన్ని తీర్చుకుంది. మండలంలోని ఆసుపాక గ్రామానికి చెందిన హలవత్ రాములమ్మ(45)బుధవారం ఉదయం ఆసుపాక నుంచి నందిపాడు గ్రామానికి టీవీఎస్ వాహనంపై కురగాయాలు విక్రయించేందుకు వెళ్తూ గాద్రాల స్టేజీ వద్ద అదుపుతప్పి కింది పడింది. స్థానికులు ఆస్పత్రికి చేర్పించినప్పటికీ చికిత్స అందేలోపే గుండెపోటుతో చనిపోయింది. గతంలోనే భర్త చనిపోవడం, కుమారులు లేకపోవడంతో చిన్న కుమార్తె ప్రవంతి కుండ చేతబట్టి, తల కొరివి పెట్టింది.

ఎస్సైకి ఎమ్మెల్యే నివాళి

దమ్మపేట: గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన దమ్మపేట అదనపు ఎస్సై సీమ నాయక్ భౌతిక కాయానికి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పూలమాలతో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతకుముందుగా ఖమ్మంలోని మమత ఆస్పత్రిలో డెంగీతో చికిత్స పొందుతున్న తన వ్యక్తిగత సహాయకుడు జారే విజయ్ కుమారుడు నిరీక్షణ్‌ను పరామర్శించారు. ఎంపీపీ సోయం ప్రసాద్, రాజేష్, విజయ్ పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలి

గుండాల: మండలంలోని కొడవటంచ గ్రామ సమీపంలోని కిన్నెరసాని, ఏడుమెలికల వాగు కలిసే చోట హైలెవల్ వంతెన నిర్మించాలని జెడ్పీటీసీ వాగబోయిన రామక్క ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును విజ్ఞప్తి చేశారు. బుధవారం కొడవటంచ, పాలగూడెం, నాగారం గ్రామస్తులతో కలిసి ఆమె మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించారు. ఆయా గ్రామాల నుంచి యానయ్య, రామస్వామి,పర్శక రవి, తరుపతయ్య, మల్లయ్య, కుటుంబ స్వామి, అనీల్, సుధాకర్, అప్పారావు, నవీన్, చంద్రమ్మచ యశోద పాల్గొన్నారు.

ఫామ్–16 ఇవ్వాలి

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా కార్మికులకు ఫామ్–16 వెంటనే ఇవ్వాలని సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వార్షిక సంవత్సరం ముగిసి నాలుగు నెలలు కావస్తున్నా నేటికి ఫామ్–16 ఇవ్వలేదన్నారు. టీబీఎంపీ ప్రసాద్, మాచారపు లక్ష్మారావు, రామ్మూర్తి, నందం ఈశ్వర్ రావు, లక్ష్మణరావు, విల్సన్ రాజు, ప్రభాకర్‌రావు, శ్రీకాంత్, కె.శ్రీను, సుమన్, రాజ్‌కుమార్, బిక్షపతి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణను విరమించుకోవాలి

గుండాల: ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయడంతోపాటు ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. 10వ తేదీన కోరికల దినం పాటించాలని కేంద్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఆందోళనల్లో భాగంగా సీఐటీయూ నాయకులు ఆయా ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేసి, వినతిపత్రాలు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



చర్ల: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు



కరకగూడెం: నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు



మణుగూరుటౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు



ములకలపల్లి: తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆశా కార్యకర్తలు



బూర్గంపాడు: తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు



గుండాల: తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న మహిళలు



చంద్రుగొండ: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు